మనుషులూ... మనసులూ!

వై. రఘునాధరావు

ఇంపీరియల్ బాంకు గుమాస్తా శంకరం ఇంటికి బయలుదేరేడు. ఆ నాడే జీతం అందింది. ఆఫీసు గేటుదగ్గరే కాచిన కాబూలీవాడి చేతులో తను వాడిదగ్గర చేసిన అయిదువందల రూపాయల అప్పు తాలూకు నెల వడ్డీ ఏభై రూపాయలూ పోసేడు. ఆ అప్పు ఎన్ని నెలల్క్రితం చేసేడో తన కిప్పుడు జ్ఞాపకం లేదు. కుట్టు తెగిన చెప్పుల్ని ఈడ్చుకుంటూ ముందుకి సాగేడు. మధ్యాహ్నం ఎండవేడికి కరిగిన రోడ్డుమీద తారు ఇంకా గట్టిపడలేదు. భాపురంబజారులోని జయ్యలవారి కొట్లో ఖాతా జమకట్టి తిన్నగా మలబారు హోటల్లోకి పోయి కాఫీ ఆర్డరిచ్చేడు. అప్పుడే విజయా టాకీస్‌లోని ఇంగ్లీషుమాటినీ సినిమా వదిలేరు. నిమిషంలో హోటలంతా నిండి చాలా సందడిగా ఉంది. సాధారణంగా శంకరం హోటల్లోకి పోడు. ఒక వేళ అలా ఎప్పుడైనా వెళ్ళినా వాటి వాతావరణాన్ని, అక్కడ తృప్తిగా, సుష్టుగా ఫలహారాలు చేసే జన సమూహాన్ని చూడగానే ఒకరకమైన జుగుప్స, ఉడుకుమోతుతనం వేసి బయటకొచ్చేస్తాడు.

ఆరేళ్ళ క్రితం తనూ ఈ సందోహంలో ఒకడుగా ఉండేవాడు. ఇప్పుడా ఆరేళ్ళ కాలపరిమితీ ఎంతో దూరంగా కనిపిస్తుంది. ఈమధ్యలో తనకీ ఈ మందకీ మధ్య ఒక గట్టి గాజుగోడ కాలం కట్టేసింది. ఆ రోజుల్లో స్నేహితులెవరైనా సిజర్సు సిగరెట్టు *offer* చేస్తే "క్షమించాలి. గోల్డు ఫ్లాగ్ తప్ప మరో సిగరెట్టు కాల్చలేను తమ్ముడూ" అనేవాడు. ఇప్పుడు చార్మినార్ ఇచ్చినా వద్దనడు. అప్పుడు హోటల్లో కూర్చోవడమే తడవు తనని అడక్కుండానే సెర్వరు టేబిలంతా ప్లేట్లతో నింపేసేవాడు. ఈనాడో...! ఇలా ఎన్నని తలచుకోగలడు? కాఫీ పూర్తిచేసి చరచరా బయటకి నడిచేడు. ఖాళీ కడుపుమీద కాఫీ బాగా పనిచేసినట్టుంది—పార్కు చేరేసరికి ఒళ్ళంతా చెమటపట్టింది.

ఎందుకో ఆనాడు అంత వేగంగా ఇంటికి వెళ్ళాలని బుద్ధిపుట్టడం లేదు. తాపీగా పార్కులోకి పోయి ఒక బెంచీమీద నడుం వాల్చేడు. బెంచీ ఇంకా వేడిగానే ఉంది. రామలింగం చెరువుమీదినుంచి వచ్చే వెచ్చటి గాలికి వెలిగించిన అగ్గిపుల్లలు మూడు సార్లు ఆరిపోయేయి. చివరకి ఎలాగో సిగరెట్టు ముట్టించి మూడు దమ్ములు గుండెలోకి లాగేడు. వదులుతున్న సిగరెట్టు పొగలో శంకరం తండ్రి ఆకారం మసకగా మసిలింది.

"నేను ఆనాడే చెప్పలేదురా వెలుతురుండగానే ఇల్లు చక్కబెట్టుకోమని!" అన్నదా ఆకారం.

"నాకేం తెలుసు? చీకటి పడినా దీపం వెలిగించుకోవచ్చు అనుకున్నా" అన్నాడు శంకరం.

"దీపంలో చమురులేదని నీకు తెలీదూ?" అన్నది ఆకారం.

"నాకెలా తెలుస్తుంది? అయినా కన్నతండ్రే నన్నిలా అన్యాయం చేస్తాడని నే నెప్పుడేనా భావించేనా? అసలు నిన్ను చూస్తే నా అరికాలునుంచి నెత్తికెక్కుతుంది. వెళ్ళిపో" అని శంకరం ఒక పెద్ద సిగరెట్టుదమ్ముతో ఆకారాన్ని *Shoot* చేసేడు. ఆకారం చెల్లాచెదరైపోయింది. మళ్ళీ శంకరం ఒక్కడే మిగిలేడు. అన్నట్టు మరచిపోయేను. పార్కు బెంచీకూడా ఉంది. శంకరం బెంచీతో ఇలా చెప్పుకున్నాడు.

"మా డీ పెదమనిషి! ఇతడు నా తండ్రి. ఈ బరంపురంలో ఇతడికి ఎంత పలుకుబడి ఉండేదనంటే ఇతని ఆస్తిపాస్తులు విచారించకుండానే ఈ షోరీవాళ్ళు మొత్తం ఏభై వేల రూపాయల అప్పు ఇచ్చేరు. ఇంతె ఘరానాగా ఈయన చలామణీ అవబట్టే ఆ ధైర్యంతో నేను ఇంటర్మీడియేట్ మూడు సార్లు తప్పేను. ఇందులో నా తప్పేముంది? ఈ హోదా చూసే నా మామగారు తన ఎనమండుగురు కుమార్తెల్లో పెద్దదాన్ని నాకిచ్చి మహా వైభవోపేతంగా వివాహం చేసి మర్నాడు దివాలా ఎత్తేరు. ఈ అంపెమాసుకునే నా భార్య అందర్ని ఆరుపిల్లల్ని కనేసింది. ఒక సుప్రభాతాన ఈయన హఠాత్తుగా తనువు చాలించేడు. ఊరంతా ఒక్కసారి కుప్పమంది. నా దుఃఖం పరామర్శకి చేరినవాళ్ళలో బంధువులూ, స్నేహితులూ కలిపి అప్పులవాళ్ళలో సగమేనా లేరు..."

పార్కు బెంచీకి వళ్ళు జల్లుమని ఒక్కసారి చల్లగా అయిపోయింది. "తర్వాత కథ మరి చెప్పకు. నేనంతా ఊహించుకున్నాను" అన్నది బెంచీ.

శంకరం ఒక నిట్టూర్పు విడిచి జేబురుమాలు తీసి ముఖం తుడుచుకున్నాడు.

మాట్లాడిన మాటలకు వెంకట్రాముడే గనక అయ్యుంటే మన గతి ఏమైఉండేదో! గరటయ్య కొంచెం సాధువుగాబట్టి సరిపోయింది" అన్నాడు.

"సరే మాధవయ్యా. పులుసన్నం తీసుకరా తీసుకరా అన్నావే గానీ, నేనేం మింగుతానా? ధర్మకర్తలకు అయిదుగురికీ ఇళ్ళకు పంపించాలి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారికి పంపించాలి. మీకూ పంపాలి. 'మంచెడు బియ్యపు పులుసన్నం ఇదేనా?' అని అంతమందిముందు నన్నడిగవే! ఔరా! ఎంత మాటన్నావు మాధవయ్యా! నీ వట్లా మాట్లాడతావని నే కల్లోగూడా అనుకోలేదు" అన్నాడు పూజారి.

"మాధవయ్య పకపకా నవ్వి సరే భద్రయ్యా, నువ్వు ఆ అబ్బాయిని వీపుమీద దిబాలున బాదేసరికి నాకు కోపమొచ్చింది. పిల్లకుంకలు; వాళ్ళమీద కోప్పడితే ఏమయినా లాభమా? పక్కన గరటయ్య ఉన్నాడు గాడా ఆ పిల్లల్ని తిడుతుంటే, గరటయ్య కాబట్టి ఓర్చుకొన్నాడు కాని, వెంకట్రాముడే అయితే ఆ పులుసన్నంపళ్ళెం చేతికి తీసుకొని, విసిరి ముఖాన కొట్టిఉండేవాడు." అన్నాడు మాధవయ్య.

వీరభద్రయ్య వీరావేశంతో కళ్ళురిమి, "వాడివల్ల అవుతుందా? రెడ్డిగారి ధర్మాన బతికే వెధవలు, మనల్నేం చేస్తారయ్యా!" అని ధీరుశీలాగా అంటూ పూజారి బిళ్ళగోచీ సవరించుకొని దేవాలయానికి భద్రంగా తాళాలు వేశాడు.

మాధవశాస్త్రి ధ్వజస్తంభాన్ని చూస్తూ కొంతసేపు నిల్చున్నాడు. ధ్వజస్తంభం పైని చిరుగంటలు గణగణ మోగుతూ ఆకాశంలో సంగీతం ఆలపిస్తున్నాయి.

దేవాలయగోపురం మీద కాపురం చేస్తున్న పావురాళ్లు, తటతట రెక్కలు కొట్టుకుంటూ పెనుగులాడుతున్నాయి. మాధవశాస్త్రి పసిబాలుడిలాగా నిల్చొని గాలిగోపురంపై బొమ్మల్ని కొంతసేపు చూచి ఇంటికెళ్ళాడు.

(ఇంకావుంది)

★ మనుషులా... మనసులా! ★

ఎదురుగా పచ్చికలో పాపాయిలంతా కేకలేస్తూ ఆడుకుంటున్నారు. క్రమంగా బెంచీలన్నీ నిండుతున్నాయి. సిలోన్ స్టేషన్ హిందీ సినిమా సంగీతం లౌడ్‌స్పీకర్‌లోంచి ప్రసారమౌతోంది. సీతారామ విలాస్ టాకీస్‌కి మొదటి ఆటకి జనం గుంపులు గుంపులుగా పోతున్నారు శంకరం లేచేడు.

అతడింటికి చేరేసరికి బాగా చీకటి పడింది. అరుగుమీద మూడో కూతురు తీరికగా కూర్చుని ఏడుస్తోంది. తండ్రిని చూసి శ్రుతిని మరో మెట్టుమీదికెత్తింది. "ఊరుకున్నావా లేదే జన్మముండా" అంటూ ఒక అప్పడాల కర్రను ఎడంచేత్తో పట్టుకొని గబగబా లోపలినుంచి బయటికొచ్చింది అతడి భార్య. శంకరాన్ని చూడగానే కొరకొరలాడుతూ, గొణుక్కుంటూ ఇంట్లోకి వెళ్ళిపోయింది. శంకరం కూతుర్ని ఎత్తుకున్నాడు. కూతురు తల్లిమీద ఇరవై నేరాలు నాన్నతో రిపోర్టుచేసింది. శంకరం దీనికి పంచాయతీ జరుపుతానని చెప్పి సరాసరి వంటఇంటి దగ్గరికి వెళ్ళేడు.

"రోజూ నేను ఆఫీసునించి వచ్చేవేళకి దీన్ని ఏడిపిస్తూఉంటావెందుకూ?" అన్నాడు.

"నా కదో సరదా" అందామె.

"అదిగో. అలా అంటే ఇలా అంటావు. అసలే చిన్నపిల్లలు. జ్ఞానం ఉండదు. వాళ్ళతో నీకెందుకా కీచులాట?"

"జ్ఞానంలేని వెధవలు జ్ఞానం లేనట్టుండాలి. చంటిదానికి నిన్నటినుంచీ జ్వరం తగులుతోంది. నిన్న రాత్రల్లా దానికి నిద్ర లేదు. నాకు నిద్ర లేదు. ఇవాళ పగలంతా ఏడుస్తూనే ఉంది. భోజనాలన్నీ అయిం తర్వాత కాసేపు నడుం వాల్చేను. అప్పుడే అదికూడా పడుక్కుంది. ఇంతలో ఇది గదిలోకొచ్చి ఒకటే గోల. "చెల్లి లేచిపోతుంది. గోల చెయ్యకే" అన్నాను. బతిమాలుకున్నాను. సాయంత్రం నాన్న వచ్చిన తర్వాత జిలేబీ కొనిపెడతానన్నాను. నాకూ కాస్త నిద్రపట్టనిచ్చి ఆమధ్య అమ్మవారిసంబరాల్లో మీరుకొన్న బూరాని చంటిదాని చెవిలో పెట్టి గట్టిగా ఊదింది. అదొక్క కేక పెట్టింది. నాకు తెలివొచ్చి దీని మామూలు నాలుగూ చెల్లించేసేను. అది పుచ్చుకు ఇల్లల్లా ఎగరగొడుతూ, ఏడుస్తూ వీధిలోకి పోయింది. ఆ కోపం మనసులో ఉంచుకొందిగాబోలు - ఇందాకల ఆ చంటిదొక్కత్తీ గదిలో ఆడుకుంటుంటే అక్కడికివెళ్ళి మరేంచేసిందో అది పెద్దపెట్టున రాగాలు మళ్ళీ లంకించుకుంది."

శంకరంభార్యకి ఒక్కసారి కోపం ఉబికింది. "నిన్నా!" అని మళ్లీ అప్పడాల కర్రపుచ్చుకుంది. "నాన్నా!" అని బావురుమని శంకరం మెడ పెనవేసింది మూడోది.

"అబ్బ. ఊరుకోవే! నేనున్నాగా! అమ్మ నిన్నేం చెయ్యదులే!" అంటూ "కాఫీ ఇస్తావా?" అన్నాడు భార్యతో.

"ఇంట్లో పంచదార నిండుకుందని నిన్న నేగా చెప్పేను. తీసుకొచ్చేరా?" అందామె.

"మర్చిపోయేనుసుమా. ఏదో ఈపూటకి పొరుగువాళ్లింటికెళ్లి తీసుకు రద్దూ". అన్నాడు.

"అవును. మీకెందుకు జ్ఞాపకం ఉంటుంది? అసలు మీకీయిల్లూ, సంసారం అవసరం ఉంటేగా? ఇవాళ ఒకటోతారీఖు గదా అని నరసమ్మగారితో మొదటిఆట సినిమాకి వెళతానన్నాను. ఆవిడ నిండా కలదాకా మీరాకకోసం చూసిచూసి వెళ్ళిపోయింది."

"ఇవాళ పొద్దున్న నువ్వు నాతో ఏమీ చెప్పందీ నువ్వు సినిమాకి వెళతావని నేనెలా అనుకోను?"

"మీరు రోజూ ఈవేళకే ఇంటికి వస్తున్నారా?"

"రోజూ ఒకేవేళకి ఇంటికి రావాలని ఎక్కడుంది? ఇంతకీ ఆ దిక్కుమాలిన సినీమాకి రేపు పోరాదూ?"

"సినీమా దిక్కుమాలిన దెందుకౌతుంది లెండి! సరూ, సరూ! ఎక్కడున్నావే?"

"వస్తున్నా అమ్మా."

"అలా దబ్బున వదినగారింటికెళ్ళి తల కొట్టి సోలడు పంచదార అరువుపట్రా."

"అలాగే."

"నా బ్రతుకంతా ఇలా అరువులతోనే తెల్లవారేటట్టుంది." అని గొణుక్కుందామె.

"ఎందుకలా ఊరికే గొణుక్కుంటావ్? ఈ సంసారభారమంతా మహా నువ్వొక్కర్తెవే మోస్తున్నట్టు?" అన్నాడతడు.

"నిజమే. మీకు భారమైపోతే మొయ్యడం కష్టమనే మీ నాన్నగారు అంతా చులకన చేసేసి వెళ్ళిపోయేరు."

సగం కాలినసిగరెట్టుని ఒక్కసారి నడవలోకి విసిరేసేడు.

"నోర్ముయ్ మా నాన్నగారి పేరెత్తేవంటే పళ్ళు రాల్తాయి."

"ఉన్నమాటంటే అంత ఉలుకెందుకు?"

"చీటికీ మాటికీ మా నాన్న పేరెత్తుతావెందుకు? మీ నాన్న మహా నిర్వాకం చేసినట్టు!"

"మా నాన్న మీకేం తక్కువ చేసేరు? ఐదు వేల రూపాయల కట్నం మీకు ధారపోసేసేరే!"

"ధారపోసేడు మహా! ఆ సొమ్ముతో నిన్ను నాకంటగట్టలేదూ?"

ఆమె నిశ్చేష్టురాలైపోయింది. "నేను మీకు అంత కంటకప్రాయంగా ఉన్నానన్నమాట. నాకు చావైనా రాదెందుకో!"

"ఎలా వస్తుంది? నా ప్రాణానికి ఈ నలుగురాడసంతానంతో నీ ఉప్పు తగల్చడానికి రాసిఉంటే."

"ఇదిగోటే అమ్మా పంచదార!"

శంకరం భార్య చీరచెంగు నోట్లో గుచ్చుకుంటూ కాఫీచేసి దగ్గర్లో పెట్టి వంటింట్లోకి పోయింది. కాఫీ తాగి కూరలసంచీ చేతితో పట్టుకొని బజారుకి బయలుదేరేడు అతడు.

రుసరుసలాడుతూనే రాత్రి భోజనానికి కూర్చున్నాడు. "నాన్నతో నేనూ భోంచేస్తా" అంటూ మూడో కూతురు పరుగెత్తుకుంటూ వచ్చి శంకరం వొళ్లో కూర్చుంది. ఆ కూర్చోవడంలో పక్కనున్న మంచినీళ్ళగ్లాసుకి ఒక్కతాపు తగిలింది. గ్లాసులో నీళ్లన్నీ కంచంలోకి వలికేయి. కూర్చున్నదాన్ని ఒక్కగుంజు గుంజి వీపుమీద గట్టిగా నాలుగు వేస్తూ అంటించేడు. "బా"మని అది ఆరంభించింది. పావుగంటయి తనని ఎవరూ ఆడిపించడం లేదని చంటిపిల్ల కూడా దీనికి శ్రుతి కలిపింది. సావిట్లో పెద్ద అమ్మాయి, రెండోదీ ఏదో పెద్దగా ఘర్షణ పడుతూ అరుస్తున్నారు. ఇంటిల్లిపాదీ ఒక్కసారిగా ఏవో కుట్ర పన్ని తనని ఏడిపిస్తున్నట్టుంది.

"ఊరుకో అమ్మా ఊరుకో. చేతకాని వాళ్లకి పౌరుషం లావట. మీ నాన్నగారి కోపతాపాలు తీర్చడానికి మనమే ఎప్పుడూ కనిపిస్తూంటాం" అని ఓదార్చిందావిడ మూడో అమ్మాయిని.

"నేనంత చేతకానివాణ్ణి నువ్వనుకున్నప్పుడు ఇక్కడ అఘోరించడం ఎందుకు? మీ పుట్టింటికి పోయి చావరాదూ?"

"చావడానికి పుట్టిల్లెందుకు? ఆ చావంతా ఇక్కడే అవుతోంది."

"నిజమే. నీతో కాపురంచేస్తున్నాన్లూ నాకూ నిత్యచావు అవుతోంది. ఇలా రోజూ చచ్చి బతికేకంటే ఏకంగా నే చస్తే మేలు" అంటూ లేచేడు.

"అలా భోజనాలదగ్గర మీరు లేచి వెళ్ళిపోయేరంటే నేను ఉరెట్టుకుంటాను."

వెళిపోతున్నవాడల్లా గబగబా వెనక్కి వచ్చి ఆమెనో తాపు తన్నేడు. ఆమెంద



పడిపోయింది. "ఇలాగ రోజూ నన్ను వేధిస్తున్నావు చస్తాను చస్తాను అంటూ. ఏం ఉరేసుకుంటావో ఉరేసుకో, నేనూ ఏ రైలుకిందనోపడి చస్తాను. అక్కడితో ఈ లోకానికి ఇద్దరి పీడా వదుల్తుంది." తోవ కడ్డుపడ్డ ఇద్దరు పెద్దమనుష్యుల్నీ పక్కకి జోరుగా నెట్టి వీధితలుపు ధడేల్మని వేసి రోడ్డుమీదికి చరచరా వచ్చేసేడు శంకరం.

తన ఆత్మకి శాంతి, విశ్రాంతి ఏనాడో దూరమయేయి. ఆరోజు జీవితమే దుర్భరమైంది. ఇన్నాళ్లూ ఎలాగో నెట్టుకొస్తున్నాడు ఈ దయ్యాల కొంపని. • నేటితో దానికీ తనకీ రుణం తీరిపోయింది. వీధి మలుపుదగ్గర ఆగి సిగరెట్టు ముట్టించుకుని మళ్ళీ ముందుకు సాగేడు. సినీమాహాలు దగ్గర చాలా సందడిగా ఉంది. అప్పుడే "విశ్రాంతి" ఇచ్చేరు గాబోలు ఎదురుగా జయలక్ష్మీ విలాస్ కాఫీహోటలు కనిపిస్తోంది. లోనికి పోయి ఒక అరకప్పు విషం ఆర్డరు ఇస్తే! గొంతుక పూరేదాకా ఉప్మా తిని ఊపిరాడకుండా ప్రాణాలు వదిలేస్తే!

అలా ఆలోచిస్తూనే రామలింగం చెరువు దాకా వచ్చేసేడు. అక్కడ ఆగి ఇటూ అటూ చూసేడు. రావిచెట్టు నీడలో పిచ్చి బైరాగి తల ఆడించుకుంటూ కూర్చున్నాడు. కొద్ది దూరంలో ఓ శ్రీమంగలి బెంచీమీద పడుకున్న ఒక ఆసామీకి కాళ్లు పిసుకుతున్నాడు. దూరాన నలుగురు కాలేజీ కుర్రాళ్లు బాతాఖానీ వేసేరు. తనవైపు వీపు తిప్పి నీటిలో విసిరిన చేపల గాలంవైపు తదేకంగా చూస్తున్నాడు ఒక గళ్లలుంగీ మనిషి. మరెవ్వరూ లేరు. శంకరం పళ్లు గట్టిగా బిగబట్టి గబగబా పావంచాల చివరికి నడిచేడు.

"ఏమండోయ్! అదేమి టలా గుడ్డలతోనే నీళ్లలోకి దిగుతున్నారు? అక్కడ పాకుంది. జారుతారు జాగ్రత్త!"

తక్కున ఆగిపోయేయి కాళ్లు. సిమెంటు బెంచీవారను ఒక్క లంగోటాయే కట్టుకుని వంటినిండా నీరోడుతూ ఒకతను - అప్పుడే ఈత కొట్టివచ్చినట్టున్నాడు - అలసట తీర్చుకుంటున్నాడు. శంకరం ముందుకు వంగి దోసిలితో నీళ్లెత్తి మొగం కడుక్కుని నెమ్మదిగా వెనక్కి తిరిగి రోడ్డుమీది కొచ్చేసేడు.

"ఛీ! పాడు మనుషులు. ప్రశాంతంగా చద్దామన్నా చావనివ్వరు గదా!" అని తిట్టుకుంది శంకరం మనస్సు. పార్కులోంచి అప్పుడే వస్తూన్న గోపాలరావు శంకరాన్ని కేకేసేడు. వినిపించుకోనట్టే ముందుకు సాగేడు తను. కాని గోపాలరావు అంత సులువుగా వదిలే రకం కాదు. "ఒరే శంకరం! ఎక్కడికిరా ఇలా బయలుదేరేవు?"

"అలా బీచ్‌ని ఒకసారి కలుసుకుందామని."

"అయితే పద. నేనూ అటే వస్తున్నా."

తెలుగు భాషలో ఎన్ని బూతులున్నాయో అన్నిటితోనూ తిట్టింది శంకరం మనస్సు.

"ఒరే బ్రదర్! ఒక పదిరూపాయలుంటే ఇస్తావ్?"

"లేవు."

"ఇవాళే నీకు జీతం అందింది కదరా?"

"నీకు మాత్రం అందలేదూ?"

"నాకూ నీకూ ఒకటే? గంపెడు సంసారం నాది. అంతా కలిపి నలుగురు నిండు మనుషులైనా లేరు మీ ఇంట్లో. మళ్లీ పదోతారీఖున ఇచ్చేస్తానురా"

"ఒరే అప్పు పుచ్చుకున్నవాడు తీరుస్తాడంటే నేను నమ్మతానూ? నేను అప్పు చేసినవాళ్ళలో ఒకరికైనా సొమ్ము తీర్చిన పాపాన పోయేనూ? లేదురా తమ్ముడూ, మన గుమాస్తా బ్రతుకులకి అప్పు ఇవ్వడం గాని, చేసిన అప్పు తీర్చడం గాని ఎప్పుడూ ఆచారం కాదు."

"సాయంత్రంనించి ఊరల్లా తిరుగుతున్నాను. ఎక్కడా కిట్టలేదురా. ఇలా అయితే జీవించడం ఎలా?"

"నిజమే! జీవించడం ఎలా?"

"ఒరే శంకరం! ఒక్కొక్కప్పుడు ఇలా జంతువుల్లా జీవించేకంటే చస్తే నే మేలనిపిస్తుందిరా."

"ఒకొక్కప్పుడేమిటి? నాకు నిత్యమూ అలాగే అనిపిస్తూంటుంది."

"అయితే శంకరం! మనలాటి ఎందుకూ పనికిరాలిన వెధవలం ఎందుకు చావకూడదు?"

"సరిగ్గా చెప్పేవు. నేనూ ఇవాళ ఆ నిశ్చయానికే వచ్చేను. పద స్టేషన్‌కి."

"స్టేషన్‌కా. దేనికి?"

"కోటపేట లెవెల్ క్రాసింగ్ దగ్గర ఎవ్వరూ ఉండరు. అమావాస్యరాత్రిళ్లు. నాకు నువ్వు సాయం! నీకు నేను సాయం!"

"దేనికిరా?"

"ఒరే దవటా! రైలుకింద బుర్ర పెట్టి చావడానికి. దేనికని అడుగుతావేమిటి దద్దమ్మలాగు?"

నడుస్తున్నవాడల్లా బస్సుస్టాండ్ దగ్గర ఒక్కసారిగా ఆగిపోయాడు గోపాలరావు. జేబు రుమాలు తీసి చెమటపట్టిన ముఖాన్ని తుడుచుకున్నాడు.

"సోడా తాగుదాం రా" అన్నాడు. ఇద్దరూ రెండు సోడాలు తాగి, రెండుకిళ్లీలు వేసుకుని, రెండు సిగరెట్లు ముట్టించేరు.

"వస్తానురా" అన్నాడు గోపాలరావు.

"స్టేషన్‌కి రావూ?"

"ఊహు! మా చంటిదాన్ని ఇప్పుడు డాక్టరు ప్రకాశరావుదగ్గరికి తీసుకెళ్లాలి. దానికి మూడు రోజులైంది జ్వరం తగ్గడం లేదురా?"

"నీ భార్యకి ఏమీ కాలేదూ?"

"అరె! వేళకి జ్ఞాపకం చేసేవు. ఇవాళ దాని పుట్టిన దినం. ఖర్జూరం అంటే దానికెంతో ఇష్టం - ఆ సంగతే మర్చిపోయాను. థాంక్స్. వెరీ మెనీ థాంక్స్. అలా పళ్ళదుకాణానికి వెళదాం వస్తావా?"

"ఊహు! నాకు కోర్టులో కొంచెం పనుంది." ఈ మాట కొంచెం నొక్కుతూ అన్నాడు శంకరం. "సరే. సరే. గుడ్‌నైట్!" - గోపాలరావు చరచరా రంగం నుంచి నిష్క్రమణ—

మళ్ళీ శంకరం ఒక్కడే మిగిలేడు. "భార్యా, పిల్లలూ! హు!" అని శంకరం మనస్సు హూంకరించి "పదండి. ఇక్కడెందుకూ?" అంది కాళ్లని. కాళ్లు మళ్ళీ ముందుకు సాగేయి.

లెవెల్ క్రాసింగ్ దగ్గర రెక్కబల్ల దించే ఉంది. విజయనగరంవైపు వెళ్లే పాసెంజరు ఇంకా రాలేదన్నమాట. గేటుదగ్గరి రైల్వే లాంతరు మిణుకుమిణుకుమంటూ శంకరాన్ని పలకరించింది. "ఎక్కడికోయ్ మిత్రమా ఈ చీకటి రాత్రి?"

"అబ్బే! అలా కాస్త గాలి తిందామని" అన్నాడు శంకరం కొంచెం జంకుతూ.

"జాగ్రత్తగా నడువ్. ఎదురుగా *Fencing* ఉంది. అయినా ఏమిటో ఒక్కడివీ గాలితినడానికి ఇంతదూరం రావడం నాకేం బాగులేదుసుమీ" అని గొణుక్కుంది బిక్కుబిక్కుమని. లెవెల్ క్రాసింగ్ గేటుపోర్టరు ఇంట్లో ఎవరో అమ్మాయి జోరుగా ఏడుస్తోంది. ఒక మొగ గొంతుక - బహుశః పోర్టరుదై ఉంటుంది - బిగ్గరగా తిడుతోంది.

"ఆయింట్లో ఏదో గోల అవుతున్నట్టుంది?" అన్నాడు శంకరం.

"అలాగే ఉంది. నాలో చమురుకూడా ఇవాళ సరిగ్గా పోసేడు కాడు నా మొగమేనా తుడవలేదు. అగ్గిపెట్టె ఉందా?"

అంది లాంతరు ఒక వేడినిట్టూర్పు విడిచి.

"ఊఁ, ఎందుకూ?"

"ఆరిపోతానేమోనని భయం వేస్తోంది."

పుస్తకం

అన్ని కాలాలకు పనికి వచ్చే పుస్తకము. కోక్ శాస్త్రలో, ఇదివరకెన్నడూ మీరు చదివి ఉండని చాలా ఉపయోగకరమైన వ్యాసాలు ఉన్నవి. ఈ పుస్తకం వినోదాన్ని, విజ్ఞానాన్ని ఇస్తుంది. బొమ్మలతో ఉంది. మీ ఆల్బమ్‌కు మంచి ఫొటోలు 60 గల సెట్టుకు నేడే దయచేసి ఆర్డరు చేయండి. వివిధ రకాల పోజులు. రెండూ కలిసి రు. 6/-

H. H. Stores (Apw) P. B. No. 51 Meerut.

శంకరం కళ్లు జల్లుమంది. మరోక సిగరెట్టుతీసి ముట్టించబోయేడు. వెలిగించిన అగ్గిపుల్ల సిగరెట్టుకి తగిలిస్తుంటే చేతులు వణకడం శంకరం కళ్లు కళ్లారాచూసేయి.

దభీమని పొర్దరుఇంటి వీధితలుపు తెరుచుకుంది. ఆ గుడ్డివెలుతురులో ఒక స్త్రీ వెక్కి వెక్కి ఏడుస్తూ వాకిలిలో ఉన్న రాతిదిమ్మ మీద కూర్చుంది.

“నీ పాడుముఖం నాకు మరి చూపించకు. ఏ గంగలోనన్నా దూకి చావు. దరిద్రగొట్టా......” వీధి తలుపు మళ్ళీ మూసుకుంది. మరో సందర్భంలో అయితేంటే శంకరం

రెక్సోనా ప్రొప్రయిటరీ లిమిటెడ్‌వారి తరఫున భారతదేశంలో తయారుచేయబడినది
RP. 130-X52 TL

అసలువిషయం ఏమిటో కనుక్కొని ఆ అమ్మాయిని కాస్త ఓదార్చేవాడే! కాని ఈరాత్రి శంకరం ఇతరులజీవితాల్లో జోక్యం జేసుకునేస్థితిలో లేడు. అక్కడి నిశ్శబ్దమైన పరిసరాల్ని ఆమె ఏడుపు చీలుస్తోంది జాలిగా అక్కడినుంచి కదిలి రైలు పట్టాలకి వాలుగా కాస్తదూరం నడిచి రావిచెట్టు నీడలో ఉన్న సిమెంటుబల్లమీద కూర్చున్నాడు. ఎదురుగా పెద్ద జైలుగోడలు నిటారుగా రాకాసుల్లాగు ఆకాశంలోకి ఆవలిస్తున్నాయి. జైలుగేటుదగ్గిర *Mercury Vapour Lamp* నీలివెలుతురులో ఏవో నీడలు నలువైపులా నల్లని నాలుకలు చాచేయి. చుట్టూ కీచురాళ్ళకచేరీ – సన్నగా చెవుల్లో ఆ అమ్మాయిరోదన - శంకరం చుట్టుపక్కల ఉన్న *Background* తను చెయ్యబోయే కార్యానికి అన్నివిధాలా అనుకూలంగా ఉంది. శంకరం మనస్సు, పాతికసంవత్సరాలకే సర్వసుఖాల్నీ పోగొట్టుకొని, తను చేయనినేరానికి శిక్ష అనుభవించడానికి వచ్చిన ఈ బొంది తాలూకు జీవితాన్ని, ఒక్కసారిగా సింహావలోకనం చేసుకుంది.

"ఒరే శంకరం! ఒక్కసారి మనసారా ఏడ్చెయ్యరా. నేను తేలికపడతాను" అంది బరువుగా మనస్సు.

"ఛస్. నేనేం ఆడదాన్ని కాను బయటకి ఏడవడానికి. అయినా కొన్నిక్షణాల్లో నువ్వూ నేనూ వేరవుతాం. నా ఊసు నీకెందుకు?" అన్నాడు అతను. దూరంగా రైలు కూసింది. ఉలిక్కిపడ్డాడు. పోర్టరు ఇంటితలుపు తీసుకొని జండాలు పట్టుకొని బయటికొచ్చేడు.

"పాసెంజరు ఒస్తుందాది. రైల్లో మనుసులు సూసినారంటే బాగోదు. సాటుగా పో! దిక్కుమాలిన......" అని కొట్టడానికి జండాకఱ్ఱ ఎత్తి మళ్లీ దింపి ఏదోగొణుక్కుంటూ గేటుదగ్గరకి నడిచేడు. రాత్రి దిమ్మమీది స్త్రీ చలనం లేదు. దూరాన రైలుపట్టాల మలుపులో ఆ చిక్కటి చీకటిలో బ్రహ్మరాక్షసి మూడో నేత్రంలాగు చొచ్చుకువస్తోంది హెడ్ లైటు. రావిచెట్టు నీడలోని శంకరం మెల్లగా లేచేడు. చుట్టూ ఒకసారి చూసేడు. అక్కడికి బాగా దూరంలోఉన్న దుకాణందగ్గరతప్ప మరెక్కడా జనసంచారం లేదు. అమ్మాయి కూడా రోదించడం ఆపేసింది. కీచురాళ్లు శంకరాన్ని గమనించినట్టే లేదు.

రైలు మలుపు తిరిగింది. హెడ్ లైటు కాంతి ఒక్కసారిగా ఆ ప్రదేశాన్నంతటినీ వెలుగులోకి తెచ్చింది. శంకరం పాదాలకింది నేలంతా రైలు బరువుకి గజగజలాడుతోంది. ఆఖరిదమ్ము లాగి, సిగరెట్టు పారేసి, దృఢంగా, నిశ్చలంగా శంకరం అడుగులు ముందుకు వేసేడు.

"ఓసి నీ! ఎక్కడికే—ఎక్కడికే? ఆగవే అమ్మా! నా కొంప తీయకే!" భయంకరంగా అరుస్తున్నాడు పోర్టరు. ఇంజను ఊరికే కూత కూస్తోంది. తటాలున శంకరం పోర్టరుఇంటివైపు చూసేడు. వస్తూన్న రైలుబండీవైపు, పట్టాలకి మధ్యగా పరుగెడుతోంది ఆ అమ్మాయి. గేటుదగ్గరనుంచీ అరుచుకుంటూ వస్తున్నాడు పోర్టరు.

"ఆగు......ఆగు."

అది శంకరం గొంతుకే! శంకరం ఒక్కసారిగా ఇటునుంచి అమ్మాయివైపు పరుగుపుచ్చుకున్నాడు. అమ్మాయి దగ్గరికి రాగానే ఆమెని గట్టిగా పట్టుకుని ఒక్కతోపు తోసేడు. ఆ ఊపుతో ఇద్దరూ కలిసి దొర్లుకుంటూ పక్కనున్న ముళ్లతుప్పల్లో పడ్డారు. అంతే! మరుక్షణంలో శంకరం ముఖానికి ఇంజను వేడి గుప్పుమని తగిలింది. డ్రైవరు ఏదో తిడుతున్నాడు. రైలుపెట్టెలు ఒకొక్కటే దాటుతున్నాయి. పెట్టెలలోని మనుష్యులు అనేక రకాలైన చూపులతో వీళ్ళిద్దర్నీ చూస్తున్నారు. శంకరం ఒక్కసారి కళ్లు మూసుకొని కొంతసేపటికి తెరిచేడు. అప్పుడే దాటిన గార్డుపెట్టె వెనక ఎర్రటి దీపం దూరదూరంగా పోతోంది.

"నన్ను వదిలెయ్. నన్ను వదిలెయ్" అని అమ్మాయి అరుస్తూనేఉంది. ఇప్పుడా అరుపులు మొదటిసారిగా శంకరం చెవుల్లో పడ్డాయి. ఆమెను ఒక్కగుంజుతో నిలబెట్టి లాగి లెంపకాయ కొట్టేడు. ఆమె అరవడం మానేసింది. చాలాసేపయి ఏడుస్తూవుండడం మూలాన్ని వెక్కుతోంది. ఆమె రెక్కపట్టుకొని పోర్టరు ఇంటివైపు నడిపించుకొచ్చేడు.

"నా కొంపతీద్దువే! నువ్వు నాకెక్కడ దాపురించేవే!" అని దీర్ఘాలు తీస్తున్నాడు పోర్టరు.

"నోర్మూయ్!" అన్నాడు శంకరం. తెరచిన నోరుతో అలాగే ఉండిపోయేడు వాడు.

"కాసిని మంచినీళ్లు తీసుకురా."

ఆ నీళ్లతో ఆమె ముఖం కడిగి తన పంచెతో తుడిచేడు.

"చూడమ్మాయ్! ప్రాణం చాలా విలువైంది. మీ నాన్న నీ మీద ఏదో కోపం చేసుకున్నాడని ఇంత అఘాయిత్యం తలపెట్టడం తప్పుకాదూ?"

"ఏదో కోపంకాదు. ఇది నా గుండెలోనే నిప్పెట్టింది బాబూ!" అన్నాడు గుండెలు బాదుకొని పోర్టరు. శంకరం ప్రశ్నార్థకంగా వాడివైపు తిరిగేడు.

"మీరు మా రాజులు. మా బీదోళ్లపాట్లు మీకేటి తెలుస్తయ్? ఇది మనువు కెళ్లకుండానే కడుపుతో ఉంది సామీ! నాకేది దారి?"

ఈ మాటు పోర్టరు నెత్తిమీద రెండు చేతులూ వేసుకొని ఏడుస్తున్నాడు.

"దీని తల్లిపోయినకాడనుంచి దీన్ని గుండెలమీద పెంచేను. బతికి సెడినవోణ్ణయినా దీని కేలోటూ రానీ లేదు. కంటికి రెప్పలా కాపాడుకుంటూ వొచ్చినానే! ఓరి బగవంతుడా! ఇప్పుడేది దారి?"

"అబ్బబ్బ. ఊరుకోవోయ్? ఊరుకో. మొగవాడివై ఉండి నువ్వే అలా ఊరికే బెంబేలుపడిపోతే ఎలా? ఇదిగో. చూడు! వాడెవడో కనుక్కొని......మెల్లిగా.... ఏమిటి?"

"నాబం నేదు స్వామీ. అదికూడా అడిగి సూసినాను. రోజూ నా దగ్గరకి కోడిసుద్దు కొనడాని కొస్తున్న పంతులూ..."

అమ్మాయి ఒక్కసారిగా భోరుమంది.

"ఊరుకో అమ్మాయి. ఊరుకో. దీనికేదో ఉపాయం నేను చూస్తాగా. ఊరుకో! ఆ...అయితే ఆపంతులు పేరేమిటన్నావ్?"

"పేగ్లెవడికి తెలుస్తాయి సామీ. ఇదాణ్ణి 'ఇప్పుడు నా గతేటని' అడిగితే అయిదు రూపాయల నోటు సేతిలో పెట్టినాడంట! దొంగనా...! రేపు సీకటి పడేలోపల ఆడి నెత్తురు సూడకపోతే నేను గంగులుకి పుట్టినోణ్ణి కాను"

తండ్రీ కూతుళ్లకి రాజీ కుదిర్చేసరికి చాలాపొద్దుపోయింది. ఆఖరుసారిగా అమ్మాయితో శంకరం అన్నాడు.

"చూడమ్మాయ్! నీ జీవితంలో ఇలాటి ఒడిదుడుకు లనేకం వస్తాయి. వాటికి తట్టుకొని ధైర్యంగా నిల్చోవాలిగాని పిరికివాళ్లలాగు ఆత్మహత్య చేసుకుంటే నీకేం లాభం? మీ నాన్న చూడు. నీ కోసం ఎలా బెంగపెట్టుకుంటున్నాడో!" అని.

తన కూతురుకి ప్రాణదానం చేసిన మహానుభావుడు శంకరానికి దండాలర్పించుకుంటూ పోర్టరు ఇంట్లోకి పోయేడు. గేటు దాటి కోర్టు పేటరోడ్డు పట్టేడు శంకరం. తను వెళ్లిన పనేమిటి? చేసుకొచ్చిందేమిటి?

"ఒరే గుమస్తా శంకరం! నీకు చావడానికేనా అధికారం లేదురా!" అనుకున్నాడు శంకరం.

"చావడం కూడా చాతకానివాడివి బ్రతికుండి మాత్రం ఏం లాభం?" అంది శంకరం నీడ. దానివైపు కోపంగా చూస్తూ ఎలక్ట్రిక్ స్తంభం దగ్గరికి గబగబా నడిచేడు. నీడ ఆ చూపుకి తట్టుకోలేక చిన్నచిన్నదై మాయమైపోయింది.

"బాబూ! రిక్షా."

"అక్కరలేదు."

"బారకాసుకి పావలా ఇస్తే చాలు. తీసుకుపోతాను బాబూ."

"అక్కరలేదంటూంటే!"

"రాండి బాబూ! ఇయాళ బొత్తిగా బేరం నేదూ!"

శంకరం రిక్షాలో కూర్చున్నాడు. బారకాసు దగ్గర జ్యోతీ సినిమాహాలులో అప్పుడే

మొదటాట వదిలిపెట్టేరు. దొమ్మి జోరుగా ఉంది. రోడ్డుపక్క షాపులో అరకప్పు టీ తాగి మైదానంవైపు నడిచేడు. మైదానం మారుమూల ఎక్కడో ఒక పాడుపడ్డ దిగుడు బావి ఉంది. అందులో పడ్డవాళ్ళు అచోకీ చచ్చిన మర్నాడుకూడా తెలియడం కష్టం. ఒకవేళ అదృష్టం బాగుంటే...!

శంకరం అటువైపు మెల్లిగా అడుగులు వేసుకుంటూ నడిచేడు. మైదానం అంతా నిశ్శబ్దంగానే ఉన్నట్టుంది. చుట్టూ చీకటి!

దూరంగా పొలాల్లో నక్కలు అరుస్తున్నాయి. సమీపంలోని పంటకాలువ దగ్గర నుంచి కప్పలు బకబక మంటున్నాయి. చల్లటిగాలి కెరటాల్లా వచ్చి శంకరాన్ని తాకుతోంది. కొద్ది దూరంలో ఏదో ఎర్రగా కాలుతోంది.

"కొరవిదెయ్యం అయిఉంటుంది. ఈ నూతిలో ఎంతమంది చచ్చేరో!" అనుకుని శంకరం ముందుకు అడుగువేసేడు. కొరవి దయ్యం తెల్లటి చీర కట్టినట్టుంది.

"ఏం బావా! యాడకి పోతుండావ్?" అంది దయ్యం.

"హతోస్మి" అనుకున్నాడతడు.

"నేనెక్కడికి పోతే నీకెందుకు?"

"పలకరిస్తేనే అంత కోపమెందుకు బావా! జాగ్రత్త! ముందు కెళ్లేవ్! దిగుడుబావొకటుంది." అంటూనే ఆమె దగ్గరకొచ్చింది. బీడీ ఒకటి కాలుస్తోంది. శంకరం రెక్కపట్టుకొని "వస్తావా?" అంది.

"ఎక్కడికి?" అన్నాడు.

"చెబుతాగా. రా." కాలువ గట్టుమీదుగా ఆమె ముందు, తాను వెనుక నడుస్తున్నారు. అక్కడక్కడ గడ్డికొంపలు—చుట్టూ దుర్గంధం. చీకటిలో ఎక్కడో ఊరకుక్కొకటి అరుస్తోంది. కుడివైపు తిరిగి ఒక చిన్న సందులోకి ప్రవేశించేరిద్దరూ. చేతిరుమాలు ముక్కుకి అడ్డుగా పెట్టుకున్నాడు. ఒక చిన్న పాకకి గొళ్ళెం వేసిఉంది. గొళ్ళెంతీసి లోపలికి ప్రవేశించిందామె. శంకరం అనుసరించేడు. ఆమె తలుపువేసి గడియ పెట్టింది. చీకట్లో తడిమి అగ్గిపెట్టెతో చిన్న బుడ్డీదీపం ఒకటి వెలిగించి శంకరంవైపు తిరిగింది. పొగచూరుతున్న ఆముదం దీపం ఎర్రని వెలుగులో గదిలోని వస్తువుల నీడలు మట్టిగోడమీద కొట్టుకుంటున్నాయి.

మొదటిసారిగా ఆమెను చూసేడు. వయస్సు ఇరవైలోపునే ఉంటుంది. నలభై సంవత్సరాల నరకం ఆ శరీరంలో ప్రతిబింబిస్తోంది. బీడీలు తాగి తాగి పెదిమలు నల్లగా అయిపోయేయి. కళ్ళు కల్లుతాగినట్టు ఎర్రగా ఉన్నాయి. చేతులకి చవకబారు రబ్బరుగాజులు. సవరం వేసి కట్టిన జడలో బంతిపువ్వుల చెండొకటి ఉంది.

"ఎంత తీసుకుంటావ్?" అన్నాడతడు.

"నీలాటోడిదగ్గర ఎంత పుచ్చుకోనూ? ఒక రూపాయియ్యి!" అంది.

"సరే ఇస్తాను. అలా మంచంమీద కూర్చో." ఆమె కూర్చుంది.

"ఇదిగో చూడు! నేనో ప్రశ్న అడుగుతాను. జవాబు చెబుతావూ?"

"నువ్వు పిచ్చోడివి కావుగద!" అంది.

"కాను"

"అయితే అడుగు."

"నువ్విలా ఈ ఛండాలపు బ్రతుకు బతికే కంటే చావవెందుకు?"

"ఏటన్నావ్?" అంది ఒక్కసారిగా.

"ఏమిటన్నానో విన్నావుగా!"

"ఇసేటో నాకేమీ బోదపడ్డంలేదు. పోనిద్దూ!"

"నీకు పూర్తిగా బోధయింది. నీ శరీరం నాకక్కరలేదు. నీ రూపాయి ఇచ్చేస్తాను. చెప్పవూ?" బతిమాలుకున్నాడు. "నువ్వెందుకు బ్రతుకుతున్నావ్?"

"ఎందుకు బతుకుతున్నానా? చావలేక బతుకుతున్నాను. ఎలా బతుకుతున్నానంటావా? నీలాటి రకం ఈ ఊళ్లో ఉండబట్టే బతుకుతున్నాను సరా?" అంది కసిగా. ఆమె ముఖం కోపంతో ఎరుపెక్కింది.

"సరే. పోతున్నా" అని నిరాశతో ద్వారంవైపు కదిలేడు.

"ఆగు. ఇలా ఒచ్చి కూకో! సూడూ! ఒక రూపాయి డబ్బిచ్చి నా బతుకంతా కొనేద్దామనుకుంటున్నావా? ఇదిగో! నువ్వు గుమాస్తావేనా?"

"ఆ!" అన్నాడు.

"అందుకనే ఇలా అడుగుతున్నావు. అప్పుడే అనుకున్నాలే! మీదే కులం?"

"నీదే కులం?"

చెప్పింది. "ఆశ్చర్యంగా ఉందా? నాకూ ఆశ్చర్యంగానే ఉంటుంది అప్పుడప్పుడు." ఒక్కసారిగా ఆమె యాసతో మాట్లాడడం మానేసింది.

"మా నాన్న అంటుండేవాడు నా చిన్నతనంలో—మన కులంలో చాలా ఘోషా అమ్మా! అలా ఎప్పుడు పడితే అప్పుడు వీధిలోకి రాకు—అని. ఆ మాటలు తలచుకొంటూంటే నాకిప్పుడు నవ్వొస్తూంటుంది." ఆమె కళ్ళలో నీళ్ళు నిండేయి.

"నీలాగే కొన్నాళ్ళకిందట ఎవడో కథలు రాసేవాడట......అడిగేడు...... అయినా వాడి గొడవ ఇప్పుడెందుకులే... మా నాన్న చచ్చిపోయిననాడే నేనూ చద్దామనుకున్నాను. తర్వాత ఓ తురకోడు నన్నీ ఊరు లేవదీసుకువచ్చేడు. అప్పుడదంతా ప్రేమ అనుకున్నాలే! ఇక్కడికొచ్చిన తర్వాత నన్ను రోజూ తన్నేవాడు. అప్పుడూ చావలేకపోయేను. ఈరోజుకీ వాడు నాకు దాఫరుగా పనిచేస్తున్నాడు. ఇప్పుడు వాణ్ణి నేను తంతున్నాను. వాడూ చావలేడు."

కాళ్ళు మంచంమీదికి ముడిచి, మోకాళ్ళ మీద గడ్డం ఆనించి శంకరంవైపు ముఖం తిప్పింది. "నన్ను నువ్వడిగినట్టే అప్పుడప్పుడు నేనూ అనుకుంటుంటాను. నాలాటిది ఎందుకు చావకూడదు అని! కాని నేను చావలేను. మా పేటలోనే ఓకుర్రాడు పరీక్షపోయిందని ఉరపోసుకొని చచ్చేడు. మావీధిలోని ఒకర్తె మొగుడు సినిమాకి తీసుకెళ్ళలేదని నల్లమందు, నూనె తిని చచ్చింది. కాని నేనుమాత్రం చావలేను. అలా బతికేఉన్నాను. ఓరి భగవంతుడా! నాకు చావడానికి ధైర్యం ఎందుకు లేదు?"

ఆమె మంచంమీద బోర్లాపడి బిగ్గరగా ఏడుస్తోంది.

"ఈ గొడవంతా ఎత్తి నన్నిలా బాధపెట్టడానికి ఒచ్చేవు! పో ఛండాలుడా! పోవేంరా?"

శంకరం నేలమీద కూర్చున్నవాడల్లా తాపీగా లేచేడు. బుడ్డీ దీపం ఎత్తి దానికింద రూపాయినోటు పెట్టి, మెల్లిగా ద్వారం దగ్గరకి వెళ్లి తలుపు తెరచేడు.

"ఏయ్!" అంది మంచంమీదనుంచే.

"ఊ!" అని మూలిగేడు శంకరం.

"మరో రూపాయి ఉంటే ఇచ్చిపో."

"లేదు" అన్నాడు. పక్కజేబులు తడుముతే ఓ పావలాకాసు చేతికి తగిలింది.

"ఒక పావలా ఉంది" అన్నాడు.

ఆమె ఏదో గొణుక్కుంది.

"పోనీలే. అదే అలా విసిరేసిపో."

శంకరం రోడ్డుమీదికొచ్చి పొంగివస్తూన్న కన్నీళ్లని రుమాలుతో తుడుచుకున్నాడు. మబ్బు విడిపోయింది. తను ఇన్నాళ్లోయి ఛేదించలేకపోతున్న ఒక తీవ్రమైన సమస్యని ఈ చీకటిరాత్రి ఒక బక్కచిక్కి

(49-వ పేజీ చూడండి)

★ మనుషులూ...మనసులూ! ★

(12-వ పేజీ తరువాయి)

పాకలో దూరిపోయిపావలాకి కొనుక్కున్నాడు. శంకరం మానసికదృష్టిపథంలో రిక్షావాళ్లూ, హోటలు సెర్వర్లూ, రైల్వేపోర్టర్లూ, గంపలు మోసేవాళ్లూ, శరీరాన్నమ్ముకున్న వాళ్లూ, బళ్లులాగేవాళ్లూ... ఇంకా ఎందరెందరో ఒకరితర్వాత ఒకరు సాగిపోతున్నారు. వీళ్లంతా ఇంకా ఎందుకు బతికిఉన్నారు? అని శంకరం ఎప్పుడూ ఆలోచించలేదు. ఈరాత్రి ఆలోచిస్తుంటే సమాధానం దొరికింది.

ఆ మానసికవికాసంలోనే-ఆ ఉత్సాహంలోనే-ఆ మగతలోనే సందులోంచి మెయిన్‌రోడ్డుమీదకి గబగబా అడుగులు వేసేడు-మెయిన్‌రోడ్డు టర్నింగ్ కొడుతున్న కారు డ్రైవరుకి హెడ్‌లైట్ వెలుగులో హఠాత్తుగా ఒక ఆకారం ఎదురైంది. బ్రేకులు ఒక్కసారిగా వేసి హారన్ కొట్టడం, శంకరం కారు బఫర్‌కి గుద్దుకొని రోడ్డు పక్కని పడిపోవడం క్షణంలో జరిగేయి. చుట్టుపక్కల ఉన్న జనం అంతా పరుగెత్తుకుంటూ వచ్చేరు. కారులోని వ్యక్తి అందర్నీ తోసుకుంటూ ముందుకు వంగి శంకరాన్ని చూసేడు. శంకరం కళ్లు విప్పి "నువ్వా!" అని మూలిగేడు. రొమ్ముకి పక్కలో తీవ్రంగా పోటు తగిలింది. ఊపిరి సరిగ్గా రావడంలేదు. అంతకి తప్ప మరేమీ ప్రమాదం జరగలేదు. చెంప, మోచేయి, గీసుకొని రక్తం చిమ్మింది.

"లే లే" అంటూ అతడు శంకరాన్ని లేవనెత్తేడు. అతడూ, డ్రైవరూ బుజాల మీద శంకరం చేతులుంచి తాపీగా నడిపిస్తూ పక్కనేఉన్న పాకనాటి నాయుడిగారి బ్రాందీషాపులోకి తీసుకువెళ్లేరు. ఎంత పెద్ద గలభా జరుగుతుందో అని గుమిగూడిన ప్రేక్షకమహాజనులు ఈ చిన్న ఫార్సుకి ఆశాభంగం పొందినవారై రంగంనుంచి నిష్క్రమించేరు.

ఆ కారులోఉన్న నాయుడూ, తనూ ఇంటర్మీడియట్‌లో క్లాసు మేట్లు. నాయుడూ, తనతోబాటే ఓపిగ్గా మూడుసార్లూ పరీక్షల్లో తప్పిన మూలంగా వీరిద్దరి స్నేహం మరింత దృఢపడింది ఆ రోజుల్లో. తిర్వాత నాయుడు విశాఖ వెళ్ళిపోయేడు. ఈనాడు మళ్ళీ పాతస్నేహితుణ్ణి కలుసుకోడం.

"ఒరె శంకరం! నిన్ను మళ్ళీ ఇలాటి పరిస్థితులలో కలుసుకున్నందుకు విచారంగా ఉందిరా. మరేం అనుకోవు గద!" అంటున్నాడు నాయుడు.

శంకరం తల రింగురింగు మంటోంది. ఎంతపని జరిగింది! ఒక్క సెకండు అటూ ఇటూ అయిపోయిఉంటే తనేలోకంలో ఉండేవాడో ఈపాటికి! ఇంతకీ భగవంతుడంటూ ఒకడు తనని కాపాడబట్టిగాని! అయినా తనకే అర్ధరాత్రి షికార్లెందుకో! మృత్యువుని మొదటిసారిగా పరిచయం చేసుకున్న శంకరంశరీరంలోని ప్రతీ నరం వణుకుతోంది. గుండె దడదడ కొట్టుకుంటోంది.

"ఇది కాస్త లోనికి పోనీయరా. మనస్సు కుదుటపడుతుంది" అంటున్నాడు నాయుడు. శంకరం ఆ కాస్తని లోనికి పోనిచ్చేడు.

"మరో పెగ్గు ఇప్పించరా" అన్నాడు. శంకరానికీ ఔషధం కొత్తకాదు. వాళ్ళ నాన్నగారి హయాంలో నాయుడూ, శంకరం, ఈ దివ్యామృతపానంలో చాలాసార్లు మునిగి తేలుతూ ఉండేవారు. ఆ రోజులే వేరు. ఇప్పుడవి తిరిగి రావు. శంకరం గట్టిగా నిట్టూర్చేడు. బాగా మందు తీసుకున్న కొద్దిసేపటికి శంకరం హఠాత్తుగా నాయుణ్ణి కావిలించుకొని ఏడ్చేడు.

"ఒరే నాయుడూ! ఎన్నాళ్ళకి మనం మళ్ళీ కలుసుకున్నాంరా!" అని నాయుడి రెండు బుగ్గల్నీ గట్టిగా ముద్దుపెట్టుకున్నాడు...

శంకరం బ్రాందీ షాపులోంచి బయట కొచ్చేసరికి షాపులోని గడియారం పదకొండు కొడుతోంది. తూలుకుంటూ ఇంటికి బయలుదేరేడు. పార్కుదగ్గర ఆగేడు.

"లేడీస్ ఎండ్ జంటల్ మెన్?" అన్నాడు పార్కు బెంచీలను సంబోధిస్తూ.

"హియర్! హియర్!" అన్నారెవరో బెంచీల దగ్గరనుంచి.

"ఎవరురా వాడు?" అని ప్రశ్నించేడు స్పీకరు. జవాబు రాలేదు. కాసేపాగి మళ్ళీ ప్రారంభించేడు శంకరం ఈ మారు తెలుగులో.

"సోదరులారా! ఈ దేశంలో చావాలనుకున్నోడు గొప్పోడైనా కావాల - దమ్ములున్నోడైనా కావాల! కాని గుమస్తాలు మాత్రం చావాలన్నా చావలేరు. వాళ్లు రోజూ చచ్చి బతుకుతుండాలసిందే! ఆ! అంతే! నా సవాల్‌ని కాదనే మొగోడెక్కడెవడైనా ఉంటే ముందుకు రండి. ఈ షంకరం జవాబు చెప్తాడు. నీకేం భయం లేదురా షంకరం! నేనున్నాను నీదగ్గర!" అంటూ ఛాతీ చరుచుకున్నాడు. "కాదంటారా! లెవెల్ క్రాసింగ్‌దగ్గర పోర్టరు నడగండి. శారకాసు మైదానంలోని కొరవిడయ్యన్నడగండి. మా గోపాలాన్నడగండి. ...ఒరే గోపాలం! ఎక్కడున్నావురా నువ్వు? అప్పు కావాలా? ఇండ! టీస్కో! నీ కెంత కావాలో అంత టీస్కో!"

శంకరం దగ్గర్లోని ఎలక్ట్రిక్ స్తంభాన్ని కావిలించుకొని గట్టిగా ఏడుస్తున్నాడు.

"పాపం! నిన్ను తన్నేనుకదూ! నేను దురాత్ముణ్ణి. పిరికివాణ్ణి. నాలాటి చాటకాని గుమస్తాలంటూ పెళ్లాల్ని టన్నడంకంటే ఇంకేం చెయ్యగల్రు?—ఏడుస్తున్నావా? ఛా! అలా ఏడవకూడదు. నేను చచ్చిపోటానని భయపడుతున్నావా? ఛస్! ఏదో టమాషాకి అలా అన్నానుగాని చస్తానటే పిచ్చిపిల్లా! ఇదుగో! ఇటు చూడు! ఊరుకో. మా బాబువికదూ! నీకు ఖర్జూరం కొనిపెడతాను. ఊరుకో. ఊరుకోవూ? దొంగలంజా ఛావు!"

ఎలక్ట్రిక్ స్తంభాన్ని ఒక్కతాపు తన్ని ముందుకు సాగేడు. "మేరీ జాన్ మేరీ జాన్ మేరీ" అని పాడుకుంటూ వెంకటేశ్వరస్వామి కోవెలదాకా తూలుతూ వచ్చేడు. వీధి మలుపు దగ్గర చెన్నయ్యశెట్టి రాత్రి ఒకటికని బయటకొచ్చినవాడల్లా తాగినవాడిని చూడగానే గబగబా ఇంట్లోకి పరుగెత్తి తలుపు ఢడీమని వేసేసుకున్నాడు.

శంకరం వీధిలో ఏదో దొమ్మి జరుగుతున్నట్టుంది. తనని ముందుకు పోనియ్యని జనాన్ని చూస్తే చికాకు వేస్తోంది అతడికి. "ఇదేమిటయ్యా! అర్ధరాత్రయినా ఈ గోలంటూ టప్పుకోండి. టప్పుకోండి." అన్నాడు శంకరం ఇద్దరు ముగ్గుర్ని పక్కకి నెడుతూ. ఎవరో శంకరం చొక్కాని పట్టుకొని ఆపేరు. "నువ్వట్రా శంకరం! ఆరి దౌర్భాగ్యుడా! ఇంతసేపాయి ఎక్కడ తిరుగుతున్నావురా?" అన్నాడతడు. "ఏం ఏం కావాలి?"

"ఇంకా ఏం కావాలని అడుగుతున్నావా? నీకింకా తెలీదూ? ని పెళ్లాం రెండుగంటల క్రితం నూతులో గెంతేసిందిరా!..."

శంకరం అక్కడే, ఆ మట్టినేలలోనే చతికిలపడిపోయేడు. రావివారి పడియాలో వీధికుక్కలు వికారంగా అరుస్తుంటే దట్టముగా మబ్బు పట్టిన ఆకాశం ఒక్కసారి ఉరిమింది. ★

రాజా - పేద
వెల రు. 2-0-0
ఆంధ్ర గ్రంథమాల,
మద్రాసు-1